# ఆమ్ ఆద్మీ బీమా యోజన

**పథకం వివరాలు:**

ఈ పథకం ఎల్.ఐ.సి. సంస్థ ద్వారా అమలుచేయబడుతుంది.

రాష్ట్ర ప్రభుత్వం/కేంద్రపాలిత ప్రాంత ప్రభుత్వం ఈ పథకానికి నోడల్ ఏజెన్సీగా వ్యవహరించమే కాకుండా, ఈ పథకంలో బీమా పొందేవారి తరపున వకాల్తా పుచ్చుకున్నట్లు వ్యవహరిస్తుంది.

**అర్హత :**

భీమా చేయించుకునే వ్యక్తి 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాలలోపు వయస్సు కలిగి ఉండాలి. ఆ వ్యక్తి భూమిలేని గ్రామీణ కుటుంబానికి పెద్దగానీ, ఆ కుటుంబంలోని సంపాదించే వ్యక్తిగానీ అయి ఉండాలి.

**ప్రయోజనాలు:**

బీమా చేయించుకున్న వ్యక్తి, బీమా పాలసీ కాలవ్యవధి ముగియకముందే హఠాత్తుగా మరణిస్తే, బీమా చేయబడిన మొత్తం రూ. 30,000 నామినీకి అందచేయబడుతుంది.

**ప్రమాద ప్రయోజనాలు:** బీమా చేయించుకున్న వ్యక్తి ప్రమాదం కారణంగా మరణించినా, ప్రమాదంలో పూర్తి/పాక్షిక అంగవైకల్యం పొందినా ఈ క్రిందివిధంగా ప్రయోజనాలు అందచేయబడతాయి.

| | |
|---|---|
| ఎ) ప్రమాదం కారణంగా మరణిస్తే | రు. 75,000/- |
| బి) ప్రమాదం వలన పూర్తి, శాశ్వత అంగవైకల్యం కలిగితే | రు. 76,000/- |
| సి) ప్రమాదంలో రెండు కళ్ళూ, రెండు అవయవాలూ, లేదా ఒక కన్నూ మరియు ఒకకాలో, చెయ్యో పోయినప్పుడు | రు. 75,000/- |
| డి) ఒక కన్ను లేదా ఒకకాలో,చెయ్యో పోయినప్పుడు | రు. 37,500/- |

**ఉపకారవేతనాలు:**

ఈ ఎ.ఎ.బి.వై. పథకంకింద దీనిలోని సభ్యుల పిల్లలకు ఉపకారవేతనం రూపంలో ఒక అదనపు ఉచిత ప్రయోజనం చేకూరుతుంది. ఇద్దరికి మించకుండా 9 నుండి 12 తరగతులు చదువుతున్న పిల్లలలకు నెలకు రూ.100/- చొప్పున ఉపకారవేతనం లభిస్తుంది. ఈ మొత్తాన్ని ఆరు నెలలకొకసారి ప్రతి సంవత్సరం జనవరి 1 న, జులై 1 న చెల్లిస్తారు.

**ప్రీమియం(కిస్తీ):**

ఈ పథకంలో ప్రీమియం(కిస్తీ) రూ. 200/-. ఇందులో 50 % మొత్తాన్ని ఇందుకోసం కేంద్రప్రభుత్వంచే ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడ్డ నిధి నుంచి సబ్సిడీగా అందుతుంది. మిగతా 50 % మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది .

భారతదేశ జాతీయ పోర్టల్ India (http://www.india.gov.in) లో ప్రచురితమయింది.